ఊరూరా కొలువుదీరిన గణనాథులు

జిల్లా కేంద్రంతోపాటు నల్లగొండ, నకిరేకల్, మునుగోడు నియోజకవర్గాల్లో బుధవారం వినాయక చవితి వేడుకలను ప్రజలు భక్తిశ్రద్ధలతో జరుపుకున్నారు. వినాయక మండపాల వద్ద ప్రత్యేక పూజలు చేశారు. అదేవిధంగా సాక్షి దిన పత్రిక వాట్సాప్ సెల్ఫీ ఫొటోలు ఆహ్వానించగా విశేష స్పందన లభించింది.

– సాక్షి నెట్‌వర్క్


నకిరేకల్ : పన్నాలగూడెంలో పూజలో పాల్గొన్న ఎమ్మెల్యే వీరేశం


నల్లగొండ : పూజలో పాల్గొన్న కలెక్టర్, ఎస్పీ, స్థానిక నాయకులు


కట్టంగూర్‌లో..


స్కాలర్‌షిప్ విడుదల చేయాలని వినతిపత్రం ఇస్తున్న ఏబీవీపీ నాయకులు


చిట్యాల : పదో వార్డులో..


చండూరు : పూజలో పాల్గొన్న పట్టణ ప్రజలు


గత సంవత్సరం లడ్డూ వేలంకు సంబంధించిన చెక్కు అందజేస్తున్న వర్షిత్ రెడ్డి, చిత్రంలో మాజీ ఎమ్మెల్యే కంచర్ల


నార్కట్‌పల్లిలో ..


నల్లగొండ పట్టణంలోని సావర్కర్ నగర్‌లో..


తిప్పర్తి : పూజలు చేస్తున్న సీఐ కొండల్‌రెడ్డి


శాలిగౌరారం : ఇటుకులపహాడ్‌లో ..


నాంపల్లిలో..


మర్రిగూడ : రాంరెడ్డిపల్లిలో


బత్తుల అక్షయ, బ్రాహ్మణ వెల్లంల


దిలీప్, నకిరేకల్


జాను, మన్యు, నల్లగొండ


కందాల తనిష్కరెడ్డి, నకిరేకల్


కోట సిరిజన్, నెమ్మాని


శ్రీమహాలక్ష్మి, నల్లగొండ


పోతుల శివ, నల్లగొండ


నరేష్ నల్లగొండ


రోహిత్, చిట్యాల


రమ, రమేష్, నల్లగొండ


జగదీశ్, మర్రిగూడ


కవిత, నల్లగొండ

క్లుప్తంగా

పోరాటాలకు సిద్ధం కావాలి

నల్లగొండ టౌన్: నిర్మాణ రంగ సంక్షేమ బోర్డు రక్షణకు పోరాటాలకు సిద్ధం కావాలని సీఐటీయూ రాష్ట్ర గౌరవ అధ్యక్షుడు వంగూరి రాములు అన్నారు. గురువారం నలగొండలో జరిగిన సీఐటీయూ సభలో ఆయన మాట్లాడారు. ముందుగా యూనియన్ అధ్యక్షులు సలివోజు సైదాచారి జెండా ఆవిష్కరించారు. సమావేశంలో పాక లింగయ్య, అద్దంకి నరసింహ, ఐతరాజు రామచంద్రు, ప్రభు చారి, బ్రహ్మచారి, దాసరి నాగరాజు, నాంపల్లి శ్రీను, అవుట రవీందర్‌లు పాల్గొన్నారు.

రైతులకు యూరియా అందుబాటులో ఉంచాలి

కనగల్: రైతులకు అవసరమైన యూరియా అందించాలని కోరుతూ సీపీఎం మండల కమిటీ సభ్యుడు చీదేటి బ్రహ్మానందరెడ్డి గురువారం మండల వ్యవసాయ అధికారి బెజవాడ అమరేందర్ గౌడ్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో సీపీఎం మండల కమిటీ సభ్యులు కందుల సైదులు, నాయకులు సోము ముత్యాలు పాల్గొన్నారు.

ఆర్థిక సహాయం అందజేత

శాలిగౌరారం: నకిరేకల్ మండలం ఓగోడు గ్రామానికి చెందిన నిరుపేద గర్భిణి పూజ తీవ్ర అనారోగ్యానికి గురై హైదరాబాద్‌లోని ఓ ప్రైవేట్ హాస్పిటల్‌లో చికిత్స పొందుతోంది. ఆమె ఆర్థిక పరిస్థితి తెలుసుకున్న శాలిగౌరారం మండలానికి చెందిన హిమబిందు ఫౌండేషన్ చైర్మన్ మేడి నాగరాజు గురువారం రూ.10 వేలు ఆర్థిక సహాయం అందించారు.

ఆకారంలో..

నకిరేకల్ : శాలిగౌరారం మండలం ఆకారం గ్రామానికి చెందిన గీత కార్మికుడు కారింగుల శ్రీను (48) ఇటీవల తాటి చెట్టు పైనుంచి జారిపడి మృతి చెందాడు. కౌండిన్య అసోసియేషన్ ఆఫ్ నార్త్ అమెరికా ఆధ్వర్యంలో నకిరేకల్‌లోని సీపీఎం కార్యాలయంలో గురువారం రూ.20 వేల ఆర్థిక సహాయం అందజేశారు. కార్యక్రమంలో కల్లు గీత కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు కొండ వెంకన్న, జిల్లా సహాయ కార్యదర్శి రాచకొండ వెంకట్‌గౌడ్, అసోసియేషన్ ప్రతినిధులు నాతి గణేశ్, బాల్నే రామచంద్రుడు, బల్మూని వెంకట్, ఉప్పల గోపాల్, కల్లు గీత కార్మిక మండల అధ్యక్షుడు గుడుగుంట్ల బుచ్చిరాములుగౌడ్ పాల్గొన్నారు.

తాగునీటి సమస్య పరిష్కారం

మర్రిగూడ : మండల కేంద్రంలోని కేజీబీవీ, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులు తాగునీటికి ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్న విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి గురువారం పాఠశాలల్లో తాగునీటి బోర్ వేయించినట్లు కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు రాందాస్ శ్రీనివాస్ తెలిపారు. అదేవిధంగా యరగండ్లపల్లి గ్రామంలో బొడ్రాయి బజార్‌లో బోర్‌ను వేయించారని తెలిపారు.

దోబీఘాట్ పూర్తి చేయాలి

చిట్యాల: మున్సిపాలిటీలో అసంపూర్తిగా నిలిచిపోయిన మోడ్రన్ దోబీఘాట్ పనులను పూర్తి చేయాలని సీపీఎం జిల్లా కమిటీ సభ్యుడు జిట్ట నగేష్, అవిశెట్టి శంకరయ్య, రజక వృత్తిదారుల సంఘం రాష్ట్ర కమిటీ సభ్యుడు ఐతరాజు యాదయ్య డిమాండ్ చేశారు. మున్సిపాలిటీలో అసంపూర్తిగా నిలిచిపోయిన మోడ్రన్ దోబీఘాట్‌ను గురువారం వారు పరిశీలించి మాటాడారు.

కంప్యూటర్లు బహూకరణ

మర్రిగూడ : రాంరెడ్డి ప్రాథమిక పాఠశాలకు ఆ పాఠశాల పూర్వ విద్యార్థి కోరెంక యాదయ్య తన తల్లిదండ్రులు ఎల్లమ్మ-నర్సింహ జ్ఞాపకార్థం రెండు కంప్యూటర్లను అందించారు. అదే విధంగా దాత నీరుడు సందీప్‌రెడ్డి మరో కంప్యూటర్ బహూకరించారు. ప్రధానోపాధ్యాయుడు అంజయ్య, పాల్గొన్నారు.

రైతుల ఇక్కట్లు

కట్టంగూర్ : కట్టంగూర్ పీఏసీఎస్‌కు గురువారం 440 బస్తాల యూరియా రావడంతో విషయం తెలుసుకున్న రైతులు తమ పేర్లను నమోదు చేసుకున్నారు. రైతులు అధిక సంఖ్యలో రావడంతో ఏఓ గిరిప్రసాద్ సింగిల్ విండో సిబ్బంది, పోలీసుల సహకారంతో ఆధార్ కార్డుకు 2 బస్తాల చొప్పున పంపిణీ చేశారు. శుక్రవారం 440 బస్తాల యూరియా పీఏసీఎస్ వస్తుందని ఏఓ గిరిప్రసాద్ తెలిపారు.

వరి నాట్లు వేసి నిరసన

గట్టుప్పల్ : అంతంపేట గ్రామంలో రహదారులకు మరమ్మతులు చేయించాలని కోరుతూ బీజేపీ ఆధ్వర్యంలో రోడ్ల వెంట నిలిచిన నీటిలో వరి నాట్లు వేసి నిరసన తెలిపారు. పార్టీ మండల అధ్యక్షుడు రావుల యల్లప్ప, చిలివేరు దుర్గయ్య, జంపాల సుధాకర్, కంపే దుర్గయ్య, ఇదం రాజు పాల్గొన్నారు.

తహసీల్దార్‌కు వినతి

మునుగోడు: ఏళ్లుగా ప్రభుత్వ భూమిలో పంటలు సాగుచేసుకుంటున్న తమకు ఆ భూమి పట్టాలు చేసి అందించాలని కోరుతూ కిష్టాపురం గ్రామానికి చెందిన దళితులు గురువారం తహసీల్దార్ ఎన్.నరేష్‌కు వినతి పత్రం అందచేశారు. లింగస్వామి, మారయ్య, వెంకన్న, మల్లయ్య, ఇస్తారి పాల్గొన్నారు.

సీపీఐ నాయకుడికి నివాళి

చండూరు : సీపీఐ నాయకుడు మాదగోని నర్సింహగౌడ్ 28వ వర్ధంతిని పురస్కరించుకొని బంగారిగడ్డ గ్రామంలో ఆయన స్తూపానికి నివాళులర్పించారు.సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు నలపరాజు రామలింగయ్య, మండల కార్యదర్శి నలపరాజు సతీష్ మాజీ జెడ్పీటీసీ మాదగోని విజయలక్ష్మీ, అరుణ్‌గౌడ్, మాజీ సర్పంచులు బోయపల్లి భిక్షమయ్య, జంగయ్య, సహాయ కార్యదర్శి పల్లె యాదయ్య, కార్యదర్శి పల్లె నర్సింహ పాల్గొన్నారు.

ఓటరు జాబితాపై అప్రమత్తంగా ఉండాలి

- బీఆర్‌ఎస్ శ్రేణులకు చిరుమర్తి పిలుపు

నకిరేకల్ : గ్రామ పంచాయతీ ఓటర్ల జాబితా ప్రకటించినందున వాటిలో లోపాలను గుర్తించేందుకు బీఆర్‌ఎస్ శ్రేణులు అప్రమత్తంగా ఉండాలని నకిరేకల్ మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య గురువారం ఒక ప్రకటనలో కార్యకర్తలకు సూచించారు. ఓటర్ల జాబితా రూపకల్పనలో కాంగ్రెస్ ప్రభుత్వం అక్రమాలకు పాల్పడే అవకాశం ఉందన్నారు.

అమరులకు నివాళి

నల్లగొండ టౌన్: సీపీఎం పట్టణ కమిటీ ఆధ్వర్యంలో నల్లగొండలోని సుందరయ్య భవన్‌లో గురువారం విద్యుత్ అమరవీరుల చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో సీపీఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యుడు సయ్యద్ హాశం, పట్టణ కార్యదర్శి దండంపల్లి సత్తయ్య, జిల్లా కమిటీ సభ్యులు పుచ్చకాయల నర్సిరెడ్డి, మల్లం మహేష్, పట్టణ కమిటీ సభ్యులు తుమ్మల పద్మ, కుంభం కృష్ణారెడ్డి పాల్గొన్నారు.

నల్లగొండ టౌన్: నల్లగొండలోని సీపీఐ కార్యాలయంలో విద్యుత్ అమరవీరుల చిత్రపటాలకు సీపీఐ నాయకులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు పబ్బు వీరస్వామి, పట్టణ కార్యదర్శి కత్ర సైదిరెడ్డి, వి లెనిన్ పాల్గొన్నారు.

మునుగోడు: విద్యుత్ అమరవీరుల వర్ధంతి సందర్భంగా వారి చిత్రపటాలకు గురువారం మునుగోడులోని సీపీఎం కార్యాలయంలో పూలమాల వేసి నివాళులర్పించారు. సీపీఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యుడు బండా శ్రీశైలం, పార్టీ మండల కార్యదర్శి సాగర్ల మల్లేష్, మండల కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

పురస్కారానికి ఎంపిక


గంటిపాక శ్రీను

చిట్యాల: మున్సిపల్ కేంద్రానికి చెందిన గంటిపాక శ్రీను గుంటూరుకు చెందిన సదరన్ ప్రైవేటు లెక్చరర్స్ అండ్ టీచర్స్ ఆర్గనైజేషన్ (ఎస్‌పీఎల్‌టీఓ) ఫౌండేషన్ అందజేస్తున్న సర్వేపల్లి రాధాకృష్ణ జాతీయ ప్రతిభా పురస్కారానికి ఎంపికైనట్లు ఆ ఆర్గనైజేషన్ ఫౌండర్ ప్రెసిడెంట్ డాక్టర్.పి.నాగయ్య, ప్రెసిడెంట్ కె.ఎస్.లక్ష్మణ్‌రావు గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. గంటిపాక శ్రీను సంస్కృత భాష, సాహిత్యంలో చేసిన కృషికి గాను ప్రతిభ పురస్కారానికి ఎంపిక చేసినట్లు పేర్కొన్నారు. ఈ నెల 31వ తేదీన గుంటూరులోని శ్రీ వెంకటేశ్వర విజ్ఞాన మందిర్‌లో జరిగే కార్యక్రమంలలో పురస్కారం అందజేస్తామన్నారు. శ్రీను ఖైరతాబాద్ డిగ్రీ కాలేజీలో అసిస్టెంట్ ప్రొఫెసర్‌గా పనిచేస్తున్నారు.

పీహెచ్‌సీలలో ప్రసవాల సంఖ్య పెంచాలి

- కలెక్టర్ ఇలా త్రిపాఠి


వివరాలు తెలుసుకుంటున్న కలెక్టర్ ఇలా త్రిపాఠి

నార్కట్‌పల్లి: ప్రాథమిక వైద్య ఆరోగ్య కేంద్రాల్లో ప్రసవాల సంఖ్య పెంచాలని కలెక్టర్ ఇలా త్రిపాఠి అన్నారు. గురువారం నార్కట్‌పల్లి ప్రాథమిక వైద్య ఆరోగ్య కేంద్రాన్ని కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు ఓపీ, మందుల స్టాక్ రిజిస్టర్‌లను పరిశీలించారు. ప్రసవాలు, గర్భిణుల సంఖ్య, ఏఎన్‌సీ పరీక్షలు, కుక్కకాటుకు సంబంధించిన వివరాలను సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ వీధికుక్కల బారిన ప్రజలు పడకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన కల్పించాలని పీహెచ్‌సీ సిబ్బందిని ఆదేశించారు. కుక్క కాటుకు గురైన వారికి రేబిస్ వ్యాధి సోకకుండా యాంటీ రేబిస్ వ్యాక్సిన్ సిద్ధంగా ఉంచుకోవాలని సూచించారు. అనంతరం మండలంలో జాతీయ కుటుంబ ప్రయోజన పథకం దరఖాస్తుల వివరాలను తహసీల్దార్ వెంకటేశ్వర్‌రావు, ఎంపీడీఓ ఉమేష్ అడిగి తెలుసుకున్నారు. ఇందిరమ్మ ఇళ్ల గ్రౌండింగ్ పెంచాలని సూచించారు.

దరఖాస్తులు సమర్పించాలి

కేతేపల్లి: జాతీయ కుటుంబ ప్రయోజన పథకం(ఎన్‌ఎఫ్‌బీఎస్) కింద సహాయం పొందేందుకు అర్హత ఉన్నవారు దరఖాస్తు చేసుకునేలా అవగాహన కల్పించాలని కేతేపల్లి తహసీల్దారు రమాదేవి పంచాయతీ కార్యదర్శులను ఆదేశించారు. గురువారం పంచాయతీ కార్యదర్శులతో నిర్వహించిన సమీక్ష సమావేశంలో ఆమె మాట్లాడారు.

శివన్నగూడెం ప్రాజెక్టు పనులు పూర్తి చేయాలి

మర్రిగూడ : శివన్నగూడెం ప్రాజెక్టు పనులను రాష్ట్ర ప్రభుత్వం వెంటనే పూర్తి చేయాలని డిమాండ్ చేస్తూ గురువారం స్థానిక తహసీల్దార్ కార్యాలయం ఎదుట బీజేపీ మండల ప్రభారి కోమటి వీరేశం ఆధ్వర్యంలో ధర్నా చేపట్టారు. అనంతరం తహసీల్దార్ జక్కర్తి శ్రీనివాసులుకు బీజేపీ నాయకులు వినతిపత్రం అందచేశారు. కార్యక్రమంలో బీజేపీ మండల అధ్యక్షుడు పాత్లావత్ రాజేందర్‌నాయక్, ఓబీసీ మోర్చా జిల్లా అధ్యక్షుడు పిట్టల శ్రీనివాస్, గ్యార గోపాల, యాస అశోక్‌రెడ్డి, కుమారస్వామి, చాపల వెంకటేష్, ప్రదీప్‌రెడ్డి, పరుశురాం, గ్యార యాదగిరి, పగిళ్ల లింగస్వామి, రామలింగం, భాస్కర్‌నాయక్, శేర్, ముత్తు లింగం పాల్గొన్నారు.

రహదారులకు మరమ్మతులు చేయించండి

- నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం


నకిరేకల్ : అధికారులతో సమీక్ష నిర్వహిస్తున్న ఎమ్మెల్యే వేముల వీరేశం

నకిరేకల్ : వర్షాలకు నియోజకవర్గ వ్యాప్తంగా ఆయా గ్రామాలకు వెళ్లే రోడ్లు ధ్వంసమై రాకపోకలకు ఇబ్బందులు కలుగుతున్నందున తక్షణమే తాత్కాలికంగా మరమ్మతులు చేయించాలని నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం అధికారులను ఆదేశించారు. నకిరేకల్‌లోని తన క్యాంప్ కార్యాలయంలో గురువారం ఎంపీడీఓలు, తహసీల్దార్లు, ఆర్‌అండ్‌బీ, ఐబీ శాఖల అధికారులతో ఆయన వేర్వేరుగా సమీక్ష నిర్వహించారు. అధ్వానంగా ఉన్న రోడ్లకు నిధుల మంజూరు కోసం ప్రతిపాదనలు సిద్ధం చేయాలని సూచించారు. ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ పనుల్లో వేగం పెంచాలన్నారు. బిల్లుల విడుదలలో జాప్యం జరగకుండా సంబంధిత శాఖ అధికారులు పర్యవేక్షణ చేయాలన్నారు. నియోజకవర్గ వ్యాప్తంగా చెరువులు, కుంటలు ఆక్రమణకు గురి కాకుండా హద్దులు నిర్ణయించాలన్నారు. భూ భారతి సమస్యలను వెంటనే పరిష్కారించాలని సూచించారు. ఈ సమీక్షంలో నకిరేకల్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్‌పర్సన్ గుత్తా మంజుల మాధవరెడ్డి, మున్సిపల్ చైర్‌పర్సన్ చౌగోని రజితాశ్రీనివాస్, పీఏసీఎస్ చైర్మన్ నాగులంచ వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

గ్రామాల అభివృద్ధికి ప్రభుత్వం పెద్దపీట

కేతేపల్లి: గ్రామీణ ప్రాంతాల అభివృద్ధికి కాంగ్రెస్ ప్రభుత్వం పెద్దపీట వేస్తోందని నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం అన్నారు. మండలంలోని గుడివాడ, కాసనగోడు గ్రామాల్లో రూ.40లక్షల వ్యయంతో గ్రామ పంచాయతీ కార్యాలయాల భవనాల నిర్మాణాలకు, కాసనగోడు మండల పరిషత్ పాఠశాలలో రూ.14.50 లక్షల వ్యయంతో కంప్యూటర్ గది నిర్మాణానికి గురువారం ఆయన శంకుస్థాపన చేసి మాట్లాడారు. నకిరేకల్ ఏఎంసీ చైర్మన్ గుత్త మంజుల, డైరెక్టర్ ఎస్‌కే.లతీఫ్ ఎంపీడీఓ బి.శ్రీనివాసరావు, ఎంఈఓ ఎ.రాజేంద్రప్రసాద్, మాజీ జెడ్పీటీసీ కోట మల్లికార్జునరావు, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు కె.శ్రీనివాస్‌యాదవ్ పాల్గొన్నారు.

గ్రామాల్లో సమస్యలపై సీపీఎం సర్వే

నకిరేకల్ : మండలంలోని చందుపట్ల గ్రామంలో సమస్యలపై సీపీఎం ఆధ్వర్యంలో గురువారం సర్వే నిర్వహించారు. కార్యక్రమంలో సీపీఎం జిల్లా నాయకురాలు కందాల ప్రమీలా, పార్టీ మండల కార్యదర్శి రాచకొండ వెంకట్‌గౌడ్, కొప్పుల అంజయ్య, జిల్లా ఉపేందర్, షాబాద్ భిక్షంరెడ్డి, గంటా అంజయ్య, జిల్లా రాములు గంగుల కిష్టయ్య తదితరులు పాల్గొన్నారు.

బస్సు సౌకర్యం కల్పించాలి

గట్టుప్పల్ : నల్లగొండ నుంచి వెల్మకన్నె మీదుగా చౌటుప్పల్‌కు బస్సు సౌకర్యం కల్పించాలని సీపీఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు బండ శ్రీశైలం ప్రభుత్వాన్ని కోరారు. గురువారం గట్టుప్పల్ మండల పరిధిలోని వెల్మకన్నె గ్రామంలో ఇంటింటికీ సీపీఎం కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. కార్యక్రమంలో సీపీఎం జిల్లా కమిటీ సభ్యులు చాపల మారయ్య, టేకుమెట్ల కృష్ణ, పడసబోయిన యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

రైతు మార్కెట్ యార్డును ఏర్పాటు చేయాలి

చిట్యాల: వెలిమినేడు గ్రామంలోని సుర్కంటిగూడెంలో రైతు మార్కెట్ యార్డు, శ్మశానవాటిక ఏర్పాటు చేయాలని ఆ గ్రామానికి చెందిన సీపీఎం మండల కమిటీ సభ్యుడు పంది నరేష్ కోరారు. సమస్యలపై సర్వేలో భాగంగా ఆయన గ్రామంలో పర్యటించి మాట్లాడారు. పార్టీ మండల కమిటీ సభ్యుడు పంది నరేష్, సుర్కంటి మోహన్‌రెడ్డి, నాతి వెంకట్రామయ్య, ఆడేపు రమేష్, అర్రూరి శంభయ్య, అర్రూరి నర్సింహ, దేశబోయిన లింగస్వామి, సుర్కంటి పాపిరెడ్డి, నర్సిరెడ్డి పాల్గొన్నారు.

రోడ్డు నిర్మాణం పూర్తి చేయాలని..

రామగిరి (నల్లగొండ): నల్లగొండ మండలంలోని నర్సింగ్‌భట్ల-నల్లగొండ రోడ్డు నిర్మాణం రెండు సంవత్సరాలు గడిచినా పూర్తికాకపోవడంపై గురువారం సీపీఎం ఆధ్వర్యంలో నిరసన వ్యక్తం చేశారు. కార్యక్రమంలో సీపీఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు పాలడుగు నాగార్జున, జిల్లా కమిటీ సభ్యురాలు కొండా అనురాధ, నలపరాజు సైదులు, పోలె సత్యనారాయణ, కొండా వెంకన్న, బొల్లు రవీందర్, యాదయ్య, సీతారాములు పాల్గొన్నారు.

తిప్పర్తి : గ్రామీణ ప్రాంతాల్లో నెలకొన్న సమస్యలను వెంటనే పరిష్కరించాలని సీపీఎం రాష్ట్ర కమిటీ సభ్యుడు ముదిరెడ్డి సుధాకర్‌రెడ్డి ప్రభుత్వాన్ని కోరారు. సీపీఎం మండల కమిటీ ఆధ్వర్యంలో గురువారం అంతయ్యగూడెంలో నిర్వహించిన పాదయాత్రలో ఆయన మాట్లాడారు. కార్యక్రమంలో నన్నూరి వెంకటరమణారెడ్డి, మన్నెం భిక్షం, రాములు, లింగయ్యతదితరులు పాల్గొన్నారు.

డ్రెయినేజీ సమస్య తీర్చాలి

నాంపల్లి: మేళ్ళవాయి గ్రామంలో డ్రెయినేజీ సమస్య తీర్చాలని సీపీఎం మండల కార్యదర్శి నాంపల్లి చంద్రమౌళి అన్నారు. గురువారం గ్రామంలో నిర్వహించిన సర్వే కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. కొమ్ము లక్ష్మయ్య, రాములు, తిరుమలేష్, భిక్షమయ్య, వేలాద్రి, కొమ్ము పాల్గొన్నారు.

శాలిగౌరారంలో భారీ వర్షం



శాలిగౌరారం: మండలంలో మంగళవారం రాత్రి, బుధవారం భారీ వర్షం కురిసింది. మంగళవారం రాత్రి 38.2 మిల్లీమీటర్ల వర్షపాతం నమోదు కాగా బుధవారం 25 మిల్లీమీటర్ల వర్షపాతం నమోదైనట్లు మండల ప్రణాళిక మరియు అసిస్టెంట్ గణాంక అధికారి రామదాసు గురువారం తెలిపారు. భారీ వర్షానికి వరి, పత్తి పంటలు నీట మునిగాయి. పంట పొలాలు కోతకు గురయ్యాం

వర్షాలతో చెరువులకు జలకళ


నకిరేకల్ : అలుగు పోస్తున్న చందుపట్ల రా సముద్రం పెద్ద చెరువు

నకిరేకల్ : వర్షాలతోపాటు ఎగువన ఉన్న ఏఎంఆర్‌పీ కాల్వల ద్వారా నీటి రాకతో చిన్న పాలేరు వాగు పొంగి పొర్లగడంతో నకిరేకల్ మండలంలోని పలు గ్రామాల్లో చెరువులు, కుంటలు నిండి అలుగు పోస్తున్నాయి. చందుపట్లలోని రా సముద్రం పెద్ద చెరువు గురువారం ఉదయం నుంచి అలుగుపోస్తోంది. అదేవిధంగా మంగళపల్లి గ్రామంలోని దరఖాన్‌చెరువు, నీల కుంట, మోదల కుంటలు నీటితో నిండి కళకళలాడుతున్నాయి.

కేతేపల్లి: వర్షాలకు మండలంలోని గుడివాడ గ్రామ చెరువు నిండి అలుగు పోస్తోంది. శుక్రవారం పలు అభివృద్ధి కార్యక్రమాల శంకుస్థాపనకు గ్రామానికి వచ్చిన ఎమ్మెల్యే వేముల వీరేశం అలుగు నీటిలోకి దిగి పూలుచల్లి గంగమ్మ తల్లికి హారతి ఇచ్చారు. కొబ్బరి కాయలు కొట్టి పూజలు చేశారు. కార్యక్రమంలో కార్యక్రమంలో నకిరేకల్ ఏఎంసీ చైర్మన్ గుత్త మంజుల మాధవరెడ్డి, డైరెక్టర్ ఎస్‌కే.లతీఫ్, నాయకులు ఆర్.యాదగిరి, బొజ్జ సుందర్ తదితరులు పాల్గొన్నారు.

ఓటర్, పోలింగ్ కేంద్రాల జాబితా ప్రదర్శన


మునుగోడు ఓటరు జాబితా ప్రదర్శిస్తున్న ఎంపీడీఓ

నకిరేకల్ : గ్రామ పంచాయతీ ఎన్నికల నేపథ్యంలో నకిరేకల్ మండలంలోని ఎంపీడీఓ కార్యాలయంతోపాటు అన్ని గ్రామ పంచాయతీ కార్యాలయాల్లో గురువారం వార్డుల వారీగా ఓటర్ల జాబితా ప్రదర్శించారు. నకిరేకల్ మండలంలో మొత్తం 17 గ్రామ పంచాయతీల్లో వార్డుల వారీగా ఓటర్ల జాబితా ప్రదర్శించామని ఎంపీడీఓ వెంకటేశ్వరరావు తెలిపారు. జాబితాపై ఏమైనా అభ్యంతరాలుంటే ఈ నెల 30వ తేదీలోగా తెలపాలన్నారు. వచ్చే నెల 2వ తేదీన గ్రామాల వారీగా తుది జాబితా ప్రకటిస్తామని వెల్లడించారు.

మునుగోడు: గ్రామ పంచాయతీ ఎన్నికల సందర్భంగా వార్డుల వారీగా ఓటర్ల జాబితాను గురువారం గ్రామ పంచాయతీ కార్యాలయాల నోటీసు బోర్డుల్లో ప్రదర్శించినట్లు ఎంపీడీఓ యుగేందర్‌రెడ్డి తెలిపారు. ఆయన వెంట ఎంపీఓ అత్తర్ పర్వేజ్ అహ్మద్, పంచాయతీ కార్యదర్శులు ఉన్నారు.

గట్టుప్పల్ : మండల పరిధిలోని 7 గ్రామ పంచాయతీల్లో వార్డులవారీగా డ్రాఫ్ట్ ఓటరు జాబితాతోపాటు, డ్రాఫ్ట్ పోలింగ్ స్టేషన్ల జాబితాను మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీఓ మాధవరెడ్డి ప్రదర్శించారు. వచ్చేనెల 2వ తేదీ వరకు తుది జాబితా విడుదల చేస్తామన్నారు.